క్లుప్తంగా

జీవాలకు టీకాలు వేయించాలి



నిజామాబాద్ రూరల్ : జీవాలను పెంచుకునే వారు తప్పనిసరిగా వాటికి పీపీఆర్ టీకాలు వేయించా లని జిల్లా పశు వైద్యాధికారి రోహిత్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని మూడో డివిజన్ గూపన్ పల్లి, రాంనగర్‌లో మేకలు, గొర్రెలకు పీపీఆర్ టీకా లు వేశారు. ఈ సందర్భంగా జిల్లా పశువైద్యాధికారి మాట్లాడుతూ.. ఈ వర్షాకాల సీజన్‌లో జీవాలకు కళ్ల వెంబడి నీళ్లు రావడం, ఎక్కువగా వ్యర్థాలు పోవ డం వంటి చేస్తుంటాయని అన్నారు. అందుకే వీటి నివారణకు టీకాలు వేయించాలని సూచించారు. గూపన్‌పల్లి, రాం నగర్‌లో కలిసి 1378 జీవాలకు టీకాలు వేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సిబ్బంది రమేశ్, శ్రీనివాస్, నరేశ్, అష్రఫ్ తదితరులు పాల్గొన్నారు.

సభను విజయవంతం చేయాలి



నిజామాబాద్ రూరల్ : బీహార్ రాష్ట్రంలో ససారం నియోజకవర్గంలో ఈ నెల 10 నుంచి నిర్వహించే తెలంగాణ రైతు కూలీ సంఘం బహిరంగ సభను విజయవంతం చేయాలని రాష్ట్ర కమిటీ సభ్యుడు కత్తుల మారుతి, జిల్లా అధ్యక్షుడు పళ్ల మల్లేశ్ కోరారు. మాధవనగర్‌లోని నర్సన్న కాలనీలో సభ పోస్టర్లను శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో సభ్యులు నరసింహులు గౌడ్, సత్యనారాయణ, అనూష, రజియా, బాల గౌడ్, నరసింహులు, శంకర్, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

గంగాధర్ కుటుంబానికి భరోసా



సుభాష్‌నగర్: నగరంలోని కోటగల్లి 25వ డివిజన్ పార్టీ సీనియర్ నాయకుడు పల్నాటి గంగాధర్ అనారోగ్యంతో మృతిచెందడంతో బాధిత కుటుంబాన్ని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ శనివారం పరామర్శించారు. కుటుంబ సభ్యులకు పార్టీ, తాను ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఆయన మరణం పార్టీకి తీరని లోటన్నారు. ఎమ్మెల్యే వెంట బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగోళ్ల లక్ష్మీనారాయణ, నాయకులు ఇప్పకాయల కిశోర్, గుండా సంతోష్, సతీశ్, రవి, పవన్, ఆనంద్ తదితరులు ఉన్నారు.

బాధితులకు సరుకుల అందజేత

సిరికొండ: మండలంలోని పెద్దవాల్గోట్‌లో వరద బాధితులకు సిరికొండ కృషి గ్రామ సంఘం తరఫున నిత్యావసర సరుకులను శనివారం అందజేశారు. రెండు క్వింటాళ్ల బియ్యం, 25 కిలోల పప్పును పంపిణీ చేశారు. ఏపీఎం సువర్ణ, సీసీలు సత్యానంద్, నర్సయ్య, రాజేందర్, రాకేశ్, లత, సునీత, మహిళా సంఘం అధ్యక్షులు, మాజీ సర్పంచ్ గంగాదాస్, రాములు పాల్గొన్నారు. కుర్దుల్‌పేట్ గ్రామస్తులు కొండూర్, పెద్దవాల్గోట్ గ్రామాల్లో వరద బాధితులకు నగదును అందజేశారు.

ఆర్థిక సాయం అందజేత

ధర్పల్లి: మండలంలోని వాడి, నడిమి తండాలో ప్రాథమిక పాఠశాలలకు పీఆర్టీయూ మండల శాఖ ద్వారా రూ. 30 వేల ఆర్థికసాయాన్ని ఆయా పాఠశాల హెచ్‌ఎంలకు శనివారం అందజేశారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో పాఠశాలల్లోని ఫర్నిచర్, పుస్తకాలు, ఎలక్ట్రానిక్ వస్తువులు పూర్తిగా చెడిపోవడంతో ఈ సాయం అందించినట్లు మండల అధ్యక్షుడు వెంకట రాజారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి సతీశ్ కుమార్, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు అంకం నరేశ్, శ్రీనివాస్ గౌడ్, లింగారెడ్డి, సత్యనారాయణ, గోవర్ధన్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, రవి రాజ్ తదితరులు పాల్గొన్నారు.

చెట్టు పై నుంచి పడి ఒకరి మృతి

నిజామాబాద్ రూరల్: మండలంలోని తాళ్ల కొత్తపేట గ్రామంలో తాటి చెట్టుపై నుంచి పడి రమేశ్‌గౌడ్ (35) అనే వ్యక్తి మృతి చెందినట్లు గ్రామస్తులు శనివారం తెలిపారు. ప్రతి రోజు లాగే రమేశ్‌గౌడ్ తాటిచెట్టు ఎక్కి కల్లును తీసే క్రమంలో ప్రమాదవశాత్తు నడుముకు కట్టుకునే తాడు (మోపు) మెడకు చుట్టుకోవడంతో కింద పడి మృతి చెందాడు. గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించడంతో రూరల్ ఎస్‌హెచ్‌వో మహమ్మద్ ఆరీఫ్ ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు పేర్కొన్నారు.

గంగమ్మ ఒడికి గణనాథుడు



నిమజ్జనానికి తరలుతున్న కలెక్టరేట్ గణనాథుడు



శోభాయాత్ర రూట్‌ను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్



గాంధీ గంజ్‌లో భక్తులకు ప్రసాదం అందిస్తున్న ఏఎంసీ చైర్మన్



వినాయక్‌నగర్‌లో గణేశ్ విగ్రహంతో సెల్ఫీ తీసుకుంటున్న కుటుంబ సభ్యులు



డిచ్‌పల్లి మండలం ధర్మారం(బి)లో గణనాథుని శోభాయాత్ర

నిజామాబాద్ అర్బన్/ డిచ్‌పల్లి/ నిజామాబాద్ సిటీ/ నిజామాబాద్‌రూరల్/ జక్రాన్‌పల్లి/ నిజామాబాద్‌నాగారం/ సిరికొండ/ ధర్పల్లి/ ఇందల్వాయి/ మోపాల్: గణేశ్ నిమజ్జన ఉత్సవాలు నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో శనివారం ఘనంగా నిర్వహించారు. గణపతి బొప్పా మోరియా, ఏక్..దో..తీన్..చార్ గణపతి బొప్ప సూపర్‌స్టార్, గణేశ్ మహరాజ్‌కీ జై అంటూ చిన్నారులు, యువత గణేశ్ విగ్రహాలను స్థానిక చెరువుల్లో నిమజ్జనం చేశారు. జిల్లా కేంద్రంలో నాలుగు ఫీట్ల లోపు విగ్రహాలను వినాయక్‌నగర్‌లో ఉన్న గణేశ్ బావిలో, భారీ విగ్రహాలను బాసర నదిలో నిమజ్జనం చేశారు. నగరంలో జరుగుతున్న వినాయక నిమజ్జన ఏర్పాట్లను, శోభాయాత్ర రూట్ మ్యాప్‌ను మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్ పరిశీలించారు. జిల్లాకేంద్రంలోని దుబ్బ ప్రాంతం నుంచి వినాయక్ నగర్‌వరకు రూట్ మ్యాప్‌ను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ప్రతిష్ఠించిన వినాయకుడిని అధికారులు నిమజ్జనం చేశారు. గాంధీ గంజ్‌లో భక్తులకు ఏఎంసీ చైర్మన్ ముప్పగం గారెడ్డి, డైరెక్టర్లు మల్లేశ్, రాజలింగం, నరేందర్, మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడు కమల్ కిశోర్ అన్నప్రసాదం అందజేశారు. నిమజ్జన కార్యక్రమాల్లో భాగంగా దుబ్బ ప్రాంతం నుంచి వినాయక్‌నగర్ బావి వరకు నిర్వహించే వినాయక రథ యాత్ర బందోబస్తు విధుల్లో 12 తెలంగాణ ఎన్‌సీసీ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ విష్ణు పి. నాయర్ ఆదేశాల మేరకు ఎన్‌సీసీ అధికారులు లెఫ్టినెంట్ రామస్వామి, క్యాప్టెన్ రాజేశ్వర్, గిరిరాజ్ ప్రభుత్వకళాశాల, సీఎస్ఐ కళాశాల, జీపీటీ కళాశాల ఎన్‌సీసీ కెడెట్స్ పాల్గొన్నారు. డిచ్‌పల్లి, మోపాల్, నిజామాబాద్‌రూరల్, ఇందల్వాయి, సిరికొండ, ధర్పల్లి, జక్రాన్‌పల్లి మండలాల్లో గణేశ్ విగ్రహాలను మండపాల నిర్వాహకులు నిమజ్జనం చేశారు.





గణేశ్ విగ్రహంతో చిన్నారులు



నిమజ్జనానికి తరలుతున్న గణనాథుడు





గణేశ్ విగ్రహాలతో చిన్నారులు



వినాయక్‌నగర్‌లో..









సార్వజనిక గణేశ్ రథయాత్రలో భజనలు చేస్తున్న భక్తులు



సిరికొండలో..



గణేశ్ నిమజ్జన నిర్వహణలో ఎన్‌సీసీ కెడెట్లు





ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాల డ్రాఫ్ట్ విడుదల



జెడ్పీ కార్యాలయంలో డ్రాఫ్ట్ ఎన్నికల జాబితాను అతికిస్తున్న జెడ్పీ సీఈవో సాయాగౌడ్

నిజామాబాద్ రూరల్: స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో జిల్లా ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాలకు సంబంధించిన డ్రాఫ్ట్‌ను జిల్లా ఎన్నికల అధికారి వినయ్‌కృష్ణారెడ్డి విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లాలో 31 మండలాలు ఉండగా 31 జెడ్పీటీసీ స్థానాలు, 307 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. వీటికి సంబంధించిన 1563 డ్రాఫ్ట్ పోలింగ్ స్టేషన్ల జాబితాను ఆయా మండలాల కార్యాలయాల్లో ఉంచారు. జిల్లాలో పురుష ఓటర్లు 3,96,778, మహిళలు 4,54,621, ఇతరులు 18, మొత్తం 8,51,417 ఓటర్లు ఉన్నట్లు పేర్కొన్నారు. పోలింగ్ స్టేషన్లపై ఏమైన అనుమానాలు ఉంటే ఈనెల పదిలోపు అభ్యంతరాలు తెలుపాలని వారు కోరారు. తుది జాబితా ఈనెల 10న జిల్లా ఎన్నికల అధికారి విడుదల చేయనున్నారు.



డిచ్‌పల్లిలో..

డిచ్‌పల్లి: స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలో భాగంగా శనివారం డిచ్‌పల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రాజ్‌వీర్, ఎంపీవో శ్రీనివాస్‌గౌడ్ ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల ముసాయిదా ఓటరు జాబితాను ప్రదర్శించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలకు సంబంధించిన ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఓటరు ముసాయిదా జాబితాను మండల పరిషత్ కార్యాలయంతో పాటు అన్ని జీపీల్లో ప్రజలకు అందుబాటులో ఉంచినట్లు ఎంపీడీవో తెలిపారు. కార్యక్రమంలో మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పీసీసీ చీఫ్‌ను సన్మానించిన నాయకులు



పీసీసీ చీఫ్‌ను సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు



టోల్‌ప్లాజా వద్ద పీసీసీ అధ్యక్షుడితో నాయకులు

నిజామాబాద్ సిటీ/ ఇందల్వాయి: జిల్లా కేంద్రానికి వచ్చిన పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్‌గౌడ్‌ను జిల్లా కాంగ్రెస్ నాయకులు శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. పీసీసీ చీఫ్‌గా బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తయిన సందర్భంగా శాలువాతో సత్కరించారు. పీసీసీ డెలిగేట్ బాడ్సి శేఖర్ గౌడ్, పీసీసీ ప్రధాన కార్యదర్శి రాంభూపాల్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు, నుడా చైర్మన్ కేశ వేణు, క్రమశిక్షణా సంఘం సభ్యులు జీవీ రామకృష్ణ, యూత్‌కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు విపుల్ గౌడ్, ఆకుల మహేందర్ పాల్గొన్నారు.

హైదరాబాద్ నుంచి టోల్‌ప్లాజా మీదుగా కారులో వస్తున్న పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌ను కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. టీపీసీసీ డెలిగేట్ శేఖర్ గౌడ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి, మాజీ మేయర్ ఆకుల సుజాత, నాయకులు రాజేంద్ర ప్రసాద్, గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం



ఉపాధ్యాయులను సన్మానించిన జిల్లా పద్మశాలి సంఘం సభ్యులు



డిచ్‌పల్లిలో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న అధికారులు

నిజామాబాద్ నాగారం: ఉపాధ్యాయ ఉద్యోగం వృత్తి కాదని, సమాజం రూపురేఖలు మార్చే శక్తి అని నిజామాబాద్ జిల్లా పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షుడు దీకొండ యాదగిరి పేర్కొన్నారు. జిల్లా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నగరంలోని దేవిదాస్ భవన్‌లో శనివారం ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న 74 మంది ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు బిజ్జు దత్తాద్రి, వర్కింగ్ ప్రెసిడెంట్ పుల్గం హన్మాండ్లు, ఉపాధ్యక్షులు పెండ్యాల జీవన్, సహాయ కార్యదర్శి మెరుగు లక్ష్మీనారాయణ, నిర్వహణ అధ్యక్షుడు పిట్ల గణేశ్, కార్యదర్శి చింతల గంగాదాస్, చేనేత ఐక్య వేదిక రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి బింగి ధరంవీర్, జిల్లా కార్యదర్శి మెరుగు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



కృపాల్‌సింగ్‌ను సన్మానిస్తున్న బ్రహ్మకుమారీస్


బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో..

నిజామాబాద్ రూరల్: ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో పీఆర్టీయూ గౌరవ అధ్యక్షుడు కృపాల్‌సింగ్‌ను ఘనంగా సన్మానించారు. బ్రహ్మకుమారీస్ అంజలి, ప్రత్యూష, సుజాత, అశ్విని, వనజ పాల్గొన్నారు.

డిచ్‌పల్లిలో..

డిచ్‌పల్లి : జన్మనిచ్చేది తల్లిదండ్రులైతే పిల్లలను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనని ఎంపీడీవో రాజ్‌వీర్ అన్నారు. డిచ్‌పల్లి మండల కేంద్రంలోని మానవతాసదన్‌లో ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. మండల ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 23 మంది ఉపాధ్యాయులతో పాటు ఎంఐఎస్ కోఆర్డినేటర్, సీఆర్పీలను ఘనంగా సన్మానించి అవార్డులు అందజేశారు. మానవతాసదన్‌లో అనాథ పిల్లలకు సేవలందిస్తున్న ఉపాధ్యాయుడు అందె రమేశ్‌ను ప్రత్యేకంగా సన్మానించారు. ఎంఈవో ఈఎల్ఎన్ శ్రీనివాస్‌రెడ్డి, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, గెజిటెడ్ హెచ్‌ఎంలు, ఎల్ఎఫ్ఎల్ హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, సీఆర్పీలు, సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డుకు మరమ్మతులు



సిరికొండ: మండలంలోని పాకాల నుంచి పందిమడుగు గ్రామాల మధ్య వర్షాలకు కోతకు గురైన రోడ్డుకు శనివారం మరమ్మతులు చేయించారు. ఎమ్మెల్యే భూపతిరెడ్డి ఆదేశాలతో డీసీసీ ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో గుంతల్లో మొరం వేసి పూడ్చినట్లు తూంపల్లి సొసైటీ డైరెక్టర్ రూప్‌సింగ్ తెలిపారు.

అవార్డు గ్రహీతలకు సన్మానం

మోపాల్: రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న బోర్గాం(పి) హెచ్‌ఎం సీహెచ్ శంకర్, కంజర్ జెడ్పీహెచ్ఎస్ గణిత ఉపాధ్యాయుడు రాఘవపురం గోపాలకృష్ణను ఎంఈవో గేమ్‌సింగ్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు శనివారం బోర్గాం (పి) స్కూల్‌లో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈవో గేమ్‌సింగ్, ముదక్‌పల్లి, మోపాల్ కాంప్లెక్స్ హెచ్‌ఎంలు వెంకట లక్ష్మి, ప్రసాద్, ఎస్‌టీయూ జిల్లా అధ్యక్షుడు ధర్మేందర్, టీటీయూ జిల్లా అధ్యక్షుడు లాటికర్ రాము, టీఆర్‌టీఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి ప్రవీణ్, పీఆర్‌టీయూ రాష్ట్ర నాయకులు వెంకటేశ్ గౌడ్, మండల అధ్యక్షుడు మహేశ్వర్‌రెడ్డి, నాయకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



పైప్‌లైన్‌కు మరమ్మతులు చేపడతాం



సిరికొండ: వర్షాలకు ధ్వంసమైన మిషన్ భగీరథ పైపులైన్‌కు త్వరలో మరమ్మత్తులు చేస్తామని మిషన్ భగీరథ ఎస్ఈ రాజేందర్ తెలిపారు. కొండూర్ కప్పలవాగు వంతెన వద్ద ధ్వంసమైన పైపులైన్‌ను ఎస్ఈ శనివారం పరిశీలించారు. వాగులో వరద నీరు పారుతుండటంతో మరమ్మతులు చేపట్టలేకపోతున్నామని, వరద తగ్గగానే మరమ్మతులు చేస్తామని ఎస్ఈ తెలిపారు. ఈఈ నరేశ్‌బాబు, డీఈ అరుణ్‌కుమార్, ఏఈ శివ, ఐహెచ్‌పీ జనరల్ మేనేజర్ రాజేశ్ కులసేష్ట, మండల ఇన్‌చార్జి చారి తదితరులు పాల్గొన్నారు.

అనంతపద్మనాభ స్వామి ఆలయంలో పూజలు

నిజామాబాద్ రూరల్ : మండలంలోని మల్కాపూర్‌లో ఉన్న లక్ష్మీ అనంత పద్మనాభ స్వామి ఆలయంలో శనివారం అనంత చతుర్థి వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఆలయంలో పలువురు దంపతులు అనంత స్వామి వారి వ్రతం, సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం చేశారు. భక్తులకు అన్నదానం చేపట్టారు.

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

మోపాల్/ జక్రాన్‌పల్లి: మండలంలోని సిర్‌పూర్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పాఠశాలను మండల స్థాయిలో తీర్చిదిద్దిన సీనియర్ ఉపాధ్యాయురాలు వసంతను ప్రత్యేకంగా సన్మానించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రాము, ఉపాధ్యాయులు అనురాధ, గంగాప్రసాద్, సుకన్య, విద్యార్థులు పాల్గొన్నారు. జక్రాన్‌పల్లి మండలంలోని బాలానగర్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. హెచ్‌ఎం సుశామాంజస, సునీత, సుజాత, రేవతి, శ్రీనివాస్, విఠల్‌రావు, నర్సయ్య పాల్గొన్నారు.



సిర్‌పూర్‌లో నివాళులు అర్పిస్తున్న ఉపాధ్యాయులు



బాలానగర్‌లో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న హెచ్‌ఎం